ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
విశాఖపట్నం
ఆదివారం 22 జనవరి 2017 | 16

# ఆనందోత్సాహాల నడుమ సమారంభ్-17

ఆంధ్ర విశ్వవిద్యాలయం : ఐఐఎం విద్యార్థులు శనివారం
నిర్వహించిన సమారంభ్-17 కల్చరల్ ఫెస్టివల్ ఆద్యంతం
ఉత్సాహంగా సాగింది. 20 ఎంబీఏ కళాశాలల, మరికొన్ని
అండర్ గ్రాడ్యుయేట్ కళాశాలల విద్యార్థులు ప్రదర్శించిన
సాంస్కృతిక ప్రదర్శనలు విద్యార్థులను ఉర్రూతలూగించాయి.
శ్రీధర్ వెంకటరమణ అందించిన స్టాండప్ కామిక్ ప్రేక్షకులను
నవ్వుల్లో ముంచెత్తింది. పలు కళాశాలల విద్యార్థులు ఆలపిం
చిన గీతాలు అలరించాయి. విద్యార్థులు ప్రదర్శించిన ఫ్లాష్‌మా
బ్‌లు లయబద్ధంగా సాగాయి. ఈ సందర్భంగా నిర్వహించిన
పలు పోటీల్లో చేబ్రోలు ఆదర్శ్ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థి
పీపీఎల్ఎన్ మూర్తి రాగ పోటీలో ప్రథమ బహుమతిని
అందుకున్నాడు. గీతం వర్సిటీకి చెందిన ఫేసెస్ జట్టు స్పాట్
లైట్ డ్రామా కాంపిటీషన్‌లో ప్రథమ బహుమతి అందుకుంది.
ఆన్‌లైన్ ఫొటోగ్రఫీ ఈవెంట్ లెన్‌స్పాట్‌లో ఐఐఎం విశాఖ



నృత్యాలు చేస్తున్న విద్యార్థులు

పట్నం విద్యార్థి అభిషేక్ గోయల్ విజేతగా నిలిచాడు. పాజ్ ఎన్
ప్లే పెర్ఫార్మ్ పోటీలో కేజే సోమయ్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనే
జ్‌మెంట్ స్టడీస్ అండ్ రీసెర్చ్ టీమ్ విజేతగా నిలిచింది.
ఆనందోత్సాహాల మధ్య సాగిన ఈ కార్యక్రమాన్ని అండర్
గ్రౌండ్ అథారిటీ రాక్‌బ్యాండ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.